ధ్యానంతోనే మానసిక ప్రశాంతత

శామీర్‌పేట్: ధ్యానంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సతీమణి జమున అన్నారు. తూంకుంట మున్సిపాలిటీలోని శ్రీరామచంద్రమిషన్ కో–ఆర్డినేటర్ అర్చన, ఆశ్రమ మేనేజర్ సత్యేంద్ర ప్రకాష్ ఆధ్వర్యంలో మూడుచింతలపల్లి మున్సిపల్ కేశవరంలో ఒకరోజు ధ్యానోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఉమ్మడి శామీర్‌పేట్‌కు చెందిన 300 మంది పాల్గొన్నారు. ఆసక్తి గల వారు తూంకుంటలోని రామకృష్ణమిషన్ ఆశ్రమంలో సంప్రదించాలన్నారు. ఉచితంగా ధ్యానాన్ని నేర్పిస్తామన్నారు. లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ ఆంజనేయులు, జగ్గంగూడ మాజీ ఉపసర్పంచ్ నరేందర్‌రెడ్డి, పలువురు స్థానిక నేతలు తదితరులున్నారు.

రక్తదాన శిబిరం



మేడ్చల్: గౌడవెళ్లి మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆదివారం యువకులు శిబిరంలో పాల్గొన్ని రక్తదానం చేశారు. సామాజిక బాధ్యతగా సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించినట్లు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రాజు తెలిపారు. సురేష్, నాయకులు వీరేష్, విష్ణు, వేణుగోపాల్, రఘురాం, సాయిబాబా, సుధీర్, పురుషోత్తం, లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, వినోద్, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలపై సమీక్ష సమావేశం



కీసర: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వీఎస్‌టీ కాలనీలోని పార్కులో ఆదివారం కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీ సమస్యలపై సమావేశం నిర్వహించారు. కాలనీలో నెలకొన్న సమస్యలు, కాలనీ నూతన కమ్యూనిటీ హాల్ గురించి చర్చించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి, వీఎస్‌టీ కాలనీ అధ్యక్షులు మనోహర్, సభ్యులు పాల్గొన్నారు.

29లోగా 'సద్భావన ఫ్లాట్ల'కు డబ్బు చెల్లించాలి



భాస్కర్‌రెడ్డి

పోచారం: మున్సిపాలిటీ పరిధిలోని సద్భావన టౌన్‌షిప్ ఫ్లాట్లను లాటరీ ద్వారా పొందిన లబ్ధిదారులు ఈనెల 29 లోగా డబ్బు చెల్లించాలని తెలంగాణ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ చీఫ్ ఇంజినీర్ భాస్కర్ రెడ్డి కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. లాటరీలో 1బీహెచ్‌కే వస్తే రూ. 13 లక్షలు, 2బీహెచ్‌కే లభిస్తే రూ. 19 లక్షలు ఈనెల 29 లోగా చెల్లించాలని వివరించారు. 30 ఎకరాల విస్తీర్ణంలో సువిశాలమైన రహదారులతో జాతీయ రహదారికి సమీపంలో ఈ టౌన్‌షిప్‌ను ఏర్పాటు చేశామన్నారు. మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరలో ఫ్లాట్లు కేటాయిస్తున్నామన్నారు. టౌన్‌షిప్‌నకు కృష్ణా నీరు సరఫరా అవుతోందన్నారు. 1 బీహెచ్‌కే ఫ్లాట్లు 158, 2 బీహెచ్‌కే ఫ్లాట్లు 97 అందుబాటులో ఉన్నాయన్నారు.

దసరా ఉత్సవ నూతన కమిటీ

రామంతాపూర్: ప్రధాన రహదారిలో విజయదశమి రోజున నిర్వహించే రావణ సంహారమేళా దసరా ఉత్సవాల కమిటీని మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ ఆదివారం నియమించారు. కమిటీ చైర్మన్‌గా బుర్ర రాజేశ్వర్, అధ్యక్షులుగా వల్లపు జగన్‌యాదవ్, ఉపాధ్యక్షులుగా జగదీష్, ప్రధాన కార్యదర్శిగా బాలకృష్ణగౌడ్, సభ్యులుగా రేవు నరసింహ, సంతోష్ గుప్తా, వెంకటేష్, రవీందర్, శ్రీనివాస్, ఉపేందర్, ముత్యం దర్శనాల సుధాకర్, శైలేందర్, మహేశ్వర్‌రెడ్డి తదితరులున్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన



ఉప్పల్ మినీ శిల్పారామంలో నాట్య ప్రదర్శనతో కళాకారులు

ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. బండి ప్రేరణికుమార్ శిష్యబృందంచే నిర్వహించిన ఆంధ్రనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. ప్రార్థన గీతం, కుంభహారతి, పుష్పాంజలి, అలరిపు, వినాయకకౌతం, శివకైవారం, మూషికవాహన, సంధ్యాసమయం, దశావతారం, నవపారిజాతం తదితర అంశాలను కళాకారులు భావన, భవానీ, భవ్య, ఉజ్వల, మోక్షసారి, ప్రగతి, కేతన, బిందుప్రియ, సునీత, శ్రీజ, ధరణి తదితరులు ప్రదర్శించి మెప్పించారు.

ఆమెకు అందలం!



- 'రేవంతన్న కానుక'పేరిట చీరల పంపిణీ
- స్వయం సహాయక మహిళలకు మాత్రమే..
- గోదాంలకు చేరిన బతుకమ్మ చీరలు

సాక్షి,మేడ్చల్‌జిల్లా: మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం 'సద్దుల బతుకమ్మ'దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకుని ఆడబిడ్డలకు 'రేవంతన్న కానుక' పేరిట చేనేత చీరల పంపిణీకి శ్రీకారం చుడుతోంది. ఈనెల 21 నుంచి బతుకమ్మ పండుగ సంబురాలు ప్రారంభం కానుండటంతో ప్రభుత్వం ఒక్కో మహిళకు రెండు చీరల చొప్పున పంపిణీ చేయాలని నిర్ణయించింది. గత ప్రభుత్వం రేషన్‌కార్డులో సభ్యులైన ప్రతి మహిళకు ఒక చీర పంపిణీ చేయగా.. ప్రస్తుత ప్రభుత్వం స్వయం సహాయకసంఘాల్లోని సభ్యులందరికీ ఒక్కొక్కరికి రెండు చీరల చొప్పున పంపిణీ చేసేందుకు సన్నద్ధమవుతోంది.

☛ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో సుమారు 3.50 లక్షల మంది లబ్ధి పొందనున్నారు. ప్రస్తుతం ఒక చీర మాత్రమే పంపిణీ చేయనున్నట్లు సంబంధిత జిల్లా స్థాయి అధికారులు పేర్కొంటున్నారు. అందుకనుగుణంగా ఇటీవల ప్రభుత్వం నుంచి చీరలు రాగా.. వాటిని అందుబాటులో ఉన్న శామీర్‌పేట, జవహర్‌నగర్, రామాంతాపూర్ గోదాముల్లో నిల్వ చేశామన్నారు. త్వరలోనే వాటిని లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని అధికార వర్గాలు ప్రకటించాయి.

మహిళల ఆర్థిక బలోపేతమే లక్ష్యం..

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయటమే ధ్యేయంగా బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాల ద్వారా చిన్నపాటి వ్యాపారాలు చేసుకుంటున్న స్వయం సహాయక సంఘాలకు ఉపాధి లక్ష్యంగా వడ్డీలేని రుణాలను అందజేస్తోంది. నగర శివారులోని 10 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 29,963 స్వయం సహాయక మహిళా సంఘాలకు అధికార యంత్రాంగం రూ.29.69 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసింది.

☛ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని 3,698 మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.1.79 కోట్లు వడ్డీలేని రుణాలను అందజేసింది.

పట్టణాలు, బస్తీల్లోనూ ఉపాధి...

మేడ్చల్ జిల్లాలో మెప్మా ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న మున్సిపల్ సర్కిళ్లతో సహా పురపాలక సంఘాల్లో రూ.51 కోట్లతో ఇందిరా మహిళా శక్తి పథకం కింద పట్టణ మహిళలకు 7 రకాల చిన్నతరహా, కుటీర పరిశ్రమల ఏర్పాటుతో పాటు ఉపాధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

☛ నిర్మాణ రంగం, ఈవెంట్ మేనేజ్‌మెంట్, క్యాటరింగ్ సర్వీస్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, వ్యక్తిగతంగా కుటీర పరిశ్రమల ఏర్పాటుకు బ్యాంకు ద్వారా రుణసదుపాయం కల్పిస్తారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటునకు రూ.10 లక్షల రుణం అందజేయనుంది. దీనిలో 35 శాతం సబ్సిడీ లభించనుంది. పట్టణ మహిళలు చిన్నతరహా, కుటీర పరిశ్రమల స్థాపనకు రూ.3 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు బ్యాంకుల ద్వారా రుణం లభిస్తోంది.

రూ.50 వేల నుంచి రూ.10 లక్షలు..

మేడ్చల్ జిల్లాలో సెర్ప్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల అర్హతను బట్టి మహిళలకు వారి ఉపాధికల్పనకు రూ.50 వేల నుంచి రూ.10 లక్షల వరకు బ్యాంకు రుణాలు అందించేలా డీఆర్డీఏ చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే ఐదు మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటయ్యాయి. మరో 10 క్యాంటీన్ల కోసం కసరత్తు చేస్తోంది.

☛ 250 కోళ్ల పరిశ్రమలు, 16 మీసేవా కేంద్రాలు, 18 కుట్టుమిషిన్ కేంద్రాలు, 1697 కుటీర పరిశ్రమల ఏర్పాటు కోసం డీఆర్డీఏ అధికార వర్గాలు చర్యలు తీసుకుంటున్నాయి. మహిళా సంఘాల సభ్యులతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించే కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రభుత్వ జ్యోతిరావు పూలే స్కూల్ విద్యార్థులకు మహిళా సంఘాల సభ్యులతో దుస్తులు కుట్టించే చర్యలకూ పూనుకుంటోంది.

రుణమాఫీ చేసేంత వరకు విశ్రమించబోం..

ఐదో రోజుకు చేరిన రైతుల రిలే నిరాహార దీక్ష



ఘట్‌కేసర్: రుణమాఫీ చేసేంత వరకు విశ్రమించేది లేదని, రైతు రుణమాఫీ సాధన సమితి అధ్యక్షుడు గౌరీశంకర్ అన్నారు. ఆదివారం రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహారదీక్ష 5వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.. గద్దెనెక్కితే రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ వాగ్దానం చేసిందని, అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా.. రుణమాఫీ కాలేదన్నారు. శ్రీనివాస్‌రెడ్డి, పాండరిముదిరాజ్, చెన్నారెడ్డి, సాయినాథ్‌రెడ్డి, జంగారెడ్డి, సత్తిరెడ్డి దీక్ష చేపట్టారు. మహిపాల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ధర్మారెడ్డి, మంకయ్య, సుదర్శన్‌రెడ్డి, రవీందర్, బాల్‌రెడ్డి, అభిలాష్‌రెడ్డి, రాములు, జైపాల్ రెడ్డి, దామోదర్‌రెడ్డి, కొత్త జైపాల్‌రెడ్డి, శివకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రసాధనలో ఉద్యమకారుల పాత్ర కీలకం



కార్యకర్తలతో ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ మేయర్ కావ్య తదితరులు

ఎమ్మెల్యే మల్లారెడ్డి

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ 5వ డివిజన్ సత్యనారాయణపురం కాలనీలో బీఆర్ఎస్ నేతలు దిలీప్, జక్కుల భాస్కర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుడు రమేష్ ఇంట్లో 'కాఫీ విత్ బీఆర్ఎస్ కార్యకర్త' కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ మేయర్ కావ్య హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మాట్లాడుతూ.. తెలంగాణ సాధించడంలో ఉద్యమకారుల పాత్ర కీలకమన్నారు. వారికి 150 ఇళ్ల అందజేసిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు.

☛ జవహర్‌నగర్ కార్పొరేషన్‌ను అభివృద్ధిలో అద్భుతంగా తీర్చిదిద్దానని, జీవో–58,59తో పేదలకు యాజమాన్య హక్కులు కల్పించామన్నారు. 'కాఫీ విత్ బీఆర్ఎస్' కార్యక్రమం గొప్పగా ఉందని, ప్రతి ఆదివారం ఉద్యమకారుడి ఇంట్లో నిర్వహించాలని ఎమ్మెల్యే కార్యకర్తలకు సూచించారు. మాజీ కార్పొరేటర్లు సంగీతారాజశేఖర్, సతీష్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండల్‌ముదిరాజ్, నాయకులు పాల్, విక్రమ్, నరేష్, అశోక్, సంధ్య, లక్ష్మి, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికార సాధనకు కృషి చేయాలి

ఘట్‌కేసర్: పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ప్రబుద్ధ భారత్ బాధ్యుడు అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలంగాణ గంగ తెప్పోత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి నర్సింహ్మ హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.. 85 శాతం ఉన్న వారికి 15 శాతం ఉన్నవారు సేవలు చేస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగం బడుగులు, అట్టడుగు వర్గాల జీవితాల్లో వెలుగునింపిందని తెలిపారు. దేశ సంపదను జనాభా నిష్పత్తి ప్రకారం పంచాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. అంబేడ్కర్ ఆశయాలను ముందుకుతీసుకెళ్లాలని సూచించారు. దాసు, నర్సింగ్‌రావు, ఆంజనేయులుగౌడ్, అశోక్‌గౌడ్, రాములు, రవి, రాజేష్ కుమార్, జగదీష్, గణేష్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నేడు కలెక్టరేట్ ఎదుట సీపీఎం ధర్నా

సాక్షి,మేడ్చల్ జిల్లా: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు పూర్తయినా ఇప్పటి వరకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేడు ఆందోళనకు సిద్ధమయ్యారు. కొత్త ఆసరా పెన్షన్లు ఇప్పటి వరకు ఇవ్వకపోవడంతో పలు దశల్లో దరఖాస్తు చేసుకున్న నిరుపేదలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని సీపీఎం పేర్కొంటోంది. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ పథకాలైన ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, రూ.500 గ్యాస్ సిలిండర్, తదితర పథకాలకు 9.2 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. పథకాల అమలు సరిగ్గా లేదని ఆరోపించారు.

☛ నేడు ఉదయం 11 గంటలకు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం ప్రకటించారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

'యాత్రదానం' విజయవంతం చేయాలి



సుధాకర్, మేడ్చల్ డిపో మేనేజర్

మేడ్చల్: ఆర్టీసీ నూతనంగా చేపట్టిన 'యాత్రదానం' విజయవంతం చేసేందుకు దాతలు ముందుకురావాలని మేడ్చల్ ఆర్టీసీ డిపో మేనేజర్ సుధాకర్ అన్నారు. ఆర్టీసీ అందరికీ అందుబాటులో ఉండేలా ప్రత్యేక ప్యాకేజీలతో ప్రత్యేకంగా బస్సులు నడపుతోందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వారు, పేదలు యంత్రాలు చేసే వీలుగా దాతలు ముందుకొచ్చి బస్సుల కోసం ఆర్థికసాయం చేయాలన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

మేడ్చల్‌రూరల్: మేడ్చల్ పెద్ద చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని పెద్ద తూము వద్ద 45–50 ఏళ్లున్న వ్యక్తి మృతదేహం నీటిపై తేలుతూ.. కనబడటంతో స్థానికులు డయల్ 100కు సమాచారం అందించారు. ఈ మేరకు మేడ్చల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెయిలింగ్‌పైకి దూసుకెళ్లిన లారీ

తప్పిన భారీ ప్రమాదం



పోచారం: మున్సిపాలిటీ పరిధిలోని జోడిమెట్ల వద్ద ఆదివారం తెల్లవారు జామున జాతీయ రహదారి పక్కనే ఉన్న బాక్స్ నాలా రెయిలింగ్‌పైకి భారీ వాహనం (లారీ) దూసుకెళ్లింది. ఈ ఘటనలో వాహనం ముందు భాగం నుజ్జునుజ్జు కాగా.. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఇనుప రెయిలింగ్ పడిపోవడంతో వెంటనే వాహనాన్ని వెనకకు తీసుకుని ఉప్పల్ వైపు తీసుకొచ్చారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని ఓ బైక్ ఢీ కొట్టింది. రోడ్డుపై పడిపోయిన రెయిలింగ్‌ను తొలగించాల్సిన అవసరం ఉంది.



నూతన కమిటీకి అభినందన

ఘట్‌కేసర్: ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అఖిల భారత కోలీ సమాజ్ (ముదిరాజ్) తెలంగాణ రాష్ట్ర కమిటీకి ఎంపికైన వారికి పట్టణంలో అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదివారం అఖిల భారత కోలీ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎంపికైన బర్ల దేవేందర్‌ముదిరాజ్, కార్యదర్శిగా వెంకటనారాయణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఉదారి దర్శన్‌ముదిరాజ్, కురుపాల విజయ్‌ముదిరాజ్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. వారు మాట్లాడుతూ.. ముదిరాజ్‌లను గ్రూపు డి నుంచి ఏ గ్రూపులోకి మార్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ముదిరాజ్ సంఘం స్థానిక అధ్యక్షుడు కిష్టయ్య ముదిరాజ్, మాజీ అధ్యక్షుడు రాధాకృష్ణ, ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య, శంకర్ తదితరులున్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

అల్వాల్: మచ్చబొల్లారం డివిజన్ కౌకూర్ రాజీవ్ గృహకల్ప వద్ద జలమండలి నిధులు రూ.13 లక్షలతో 150 ఎంఎం దయా డీఐ తాగునీటి పైపులైన్ పనులను కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే మైనంపల్లి సహకారంతో పనులకు నిధులు మంజూరయ్యాయన్నారు. కాంగ్రెస్ నేతలు బొబ్బిలి సురేందర్‌రెడ్డి, మల్లికార్జున్, శ్రీశైలంయాదవ్, రాజేందర్‌రెడ్డి, సర్వేష్‌యాదవ్, వెంకటేష్, శివరాజ్, విక్కీ, మల్లేష్, అసిపుల్లాఖాన్, కిరణ్, శంకర్, సత్తిరెడ్డి, తివారి, రామకృష్ణ, సుబేదార్‌యాదవ్, శంకరమ్మ, నాగరాజు, ప్రీతమ్, పుష్ప, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



పైపులైన్ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్

పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

- 11 మంది అరెస్ట్
- రూ.59 వేల నగదు, 9 సెల్‌ఫోన్లు స్వాధీనం

జవహర్‌నగర్: గుట్టుచప్పుడు కాకుండా పేకాడుతున్న 11 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం.. దమ్మాయిగూడలోని పద్మశాలీ టౌన్‌షిప్‌లోని ఓ ఇంట్లో రహస్యంగా పేకాడుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఘటనా స్థలంలో 11 మందిని అరెస్ట్ చేసి, 9 సెల్‌ఫోన్లు, రూ.53 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో..

రైతుల వద్దకు డీవైఎఫ్ఐ



అక్బార్జాపేట్‌లో రైతులతో డీవైఎఫ్ఐ నాయకులు

మేడ్చల్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రైతుల వద్ద అనే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టినట్లు డీవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ తెలిపారు. ఆదివారం ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని అక్బార్జాపేట్‌లో నాయకులు పొలాల వద్దకు వెళ్లి రైతులను కలిశారు. సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవం సందర్భంగా పోరాట యోధులను స్మరిస్తూ.. కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. రైతుల సమస్యలను తెలుసుకుని వారికి అండగా నిలబడటంతో పాటు వారి తరుపున డీవైఎఫ్ఐ పోరాటం చేస్తుందన్నారు. నాయకులు బాలకిరణ్, పూజ, లోకేష్, వైష్ణవి, నర్సింగ్‌రావు, నాగార్జున, రంజిత్‌రెడ్డి, అఖిల్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

రేపు జోనల్ స్థాయి క్రికెట్ సెలక్షన్స్

శామీర్‌పేట్: ఉమ్మడి శామీర్‌పేట్ మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులకు 16న తూంకుంట మున్సిపాలిటీ, బొమ్మరాసిపేటలోని శాంతినికేతన్ విద్యాలయలో క్రికెట్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు శామీర్‌పేట్ జోనల్ క్రీడల కార్యదర్శి గుర్రం సత్తిరెడ్డి ఆదివారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి అండర్– 14 విభాగంలో 5 మంది, అండర్– 17 విభాగంలో 5 మంది విద్యార్థుల చొప్పున అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అండర్ –14 పాల్గొనే విద్యార్థులు 01-01-2012 తర్వాత జన్మించిన వారై ఉండాలని, అండర్ –17 విభాగంలో పాల్గొనే విద్యార్థులు 01-01-2009 తర్వాత జన్మించిన వారై ఉండాలని స్పష్టం చేశారు. అర్హత కలిగిన విద్యార్థులు సర్టిఫికెట్‌తో పాటు తెల్లటి క్రీడా దుస్తులు, షూస్, క్రికెట్ కిట్లను వెంట తీసుకురావాలన్నారు. మంగళవారం ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేయాలని చెప్పారు. వివరాలకు గోపాల్‌చారి 9490148731, నరేష్ 9666591551.

'ఎన్‌ఎఫ్‌సీ' బ్రిడ్జిని విస్తరించాలి



ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నేతలు

మల్లాపూర్: డివిజన్ బీజేపీ అధ్యక్షులు గూడూరు శైలేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిశారు. డివిజన్‌లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని ఆదివారం ఎంపీకి వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా ఎన్‌ఎఫ్‌సీ బ్రిడ్జిని విస్తరించాలని కోరారు.

◆ సూర్యనగర్ కాలనీలో డ్రైనేజీ, రోడ్లు, సమస్యల గురించి సూర్యనగర్‌కాలనీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కురుమలకు సామాజిక భవనం కోసం స్థలం కేటాయించాలని సంఘం అధ్యక్షుడు బెల్లం బక్కయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. త్వరలోనే మల్లాపూర్‌లో ఎంపీ పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

కుషాయిగూడ: భవిష్యత్‌తరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్ అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని బీకేనగర్‌లో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. అనంతరం కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యంతో భవిష్యత్‌తరాల మనుగడ ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం ఉందన్నారు. సామాజిక స్పృహతో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ పార్టీ మాజీ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్, బాలయ్యగౌడ్ తదితరులున్నారు.

ఘనంగా 'మిలాద్ ఉన్ నబీ' ఉత్సవాలు

మేడ్చల్: 'మిలాద్ ఉన్ నబీ' సందర్భంగా ముస్లింలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆదివారం జెండాలను చేత పట్టుకుని ద్విచక్రవాహనాలపై పట్టణంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ చేశారు. మజీద్ నుంచి ప్రారంభమైన ర్యాలీ వీకర్‌సెక్షన్ కాలనీ, మార్కెట్ రోడ్డు మీదుగా నిర్వహించి ముగించారు. ఇనాయత్ అలీ, లాయక్ అలీ, రఫిక్, ఆరీఫ్, మునీర్, మహబూబ్‌అలీ, ఆబేద్ తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్: కార్పొరేషన్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'మిలాల్ ఉన్ నబీ' ర్యాలీ నిర్వహించారు. వినాయక నిమజ్జనం కారణంగా వాయిదా వేసుకుని ఆదివారం జవహర్‌నగర్‌లో భారీ ర్యాలీ చేపట్టారు. ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ పాషామియా మాట్లాడుతూ.. మహ్మద్ ప్రవక్త కారణజన్ముడని, ఆయన చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాల్సిన అవసరం ఉందన్నారు. ముస్లిం పెద్దలు ఎండీ.నూరుద్దీన్ షారుఖ్, కమలీ హుస్సేన్, ఎండీ.అహ్మద్‌పాషా, ఎండీ.మథిన్, సయ్యద్, కాలేషా, ముబషీర్, అజీముద్దీన్, జావీద్, సోహెల్, యాకుబ్, ఖాజామోహినుద్దీన్, హమీద్, అమీర్, తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్: పట్టణంలోని జామా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ఘట్‌కేసర్‌లో 'మిలాద్ ఉన్ నబీ' ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ చౌరస్తా, బస్సు ప్రయాణ ప్రాంగణం, జామా మసీద్ వరకు జెండాలు చేతబూని ముస్లింలు ర్యాలీలో పాల్గొన్నారు. జామామసీద్ అధ్యక్షుడు అన్ను, ప్రధాన కార్యదర్శి కుత్బుద్దీన్, శ్రీనివాస్‌గౌడ్, మాధవరెడ్డి, ఆంజనేయులుగౌడ్, ఖలీల్, నబి, షకీల్, సద్దాం, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.



మేడ్చల్‌లో..



జవహర్‌నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ



ఘట్‌కేసర్‌లో..